# భగవంతుడు నీ హృదయములోనే ఉంటున్నాడు

అస్థిరం జీవనం లోకే అస్థిరం యౌవనం ధనమ్
అస్థిరం దారాపుత్రాది ధర్మం కీర్తిద్వయం స్థిరమ్.

ఈ భౌతికమైన జీవితము శాశ్వతమైనదికాదు. యవ్వనము, ధనము కదలిపోయే మేఘములవంటివి. ఇవికూడా స్థిరముకాదు. భార్యాబిడ్డలు, బంధుమిత్రులు వీరందరు మించువలె క్షణములో మాయమయ్యేవారు. మానవజీవితములో చక్కనైన నడత, సత్కీర్తి ఈ రెండూ శాశ్వతమైనవి. లోకములో మానవాభ్యుదయ నిమిత్తమై, మానవ నిర్మాణ నిమిత్తమై, మానవుని అభివృద్ధి నిమిత్తమై అనేక మతములు ప్రారంభమైనవి.

విష్ణువే గొప్పని వైష్ణవులనుచుండ
శంభుండు గొప్పని శైవులనగ
గణపతి గొప్పని గాణపతులు పల్క
శారద గొప్పని చదువరులన
అల్లాఘనుడటంచునల్ల తురకలు చెప్ప
శాక్తేయులందరు శక్తియనగ
నేను గొప్పయటంచు నాదు భక్తులు చెప్ప
అందరొొక్కటేయని కొందరనగ
సర్వమత సమ్మతముగను సత్యమైన
బ్రహ్మమొక్కటేయని మీరు పలుకవలయు
అతడే సత్యము అతడే ధర్మము
అతడే శాంతియు అతడే ప్రేమస్వరూపుడు.

నీతి, నిజాయితీలు, దానధర్మములు, సత్యసాంప్రదాయములు, సహనము, అహింస అన్ని మతములలోను ప్రధానమైన ప్రమాణములు

sri sathyasaivachanamrutam

ప్రేమస్వరూపులారా!

మానవజీవితములో భిన్నత్వమును దూరముచేసి ఐకమత్యమును అభివృద్ధిపరచి జీవితము ఆదర్శ జీవితముగా మానవ సమాజమునకు అందించే నిమిత్తమై ఏర్పడినదే మతమని గుర్తించి వర్తించటం అత్యవసరం. అన్ని మతముల సారము, అన్ని గ్రంథములయొక్క మూలము, అన్ని ప్రయాణముల గమ్యము ఒక్కటే! కానీ మానవుడు స్వార్థపరుడై, సంకుచిత హృదయుడై, స్వప్రయోజన నిమిత్తమై మతమును అడ్డమునుంచుకొని అనేక కలహములలో పాలుగొంటున్నాడు.

**మతములన్ని చేరి మంచినే బోధించె**
**తెలిసి మెలగవలయు తెలివితోడ**
**మతులు మంచివైన మతమేది చెడ్డది?!**
**వినుము భారతీయ వీరసుతుడ!**

నీతి, నిజాయితీ, ధర్మము, దానము, సత్యము, సాంప్రదాయము, సహనము, అహింస అన్ని మతములయొక్క ప్రధానమైన ప్రమాణములు. అన్ని మతములు విశ్వసించిన సమన్వయమైన సత్యస్వరూపములు. ప్రాచీనకాలమునుండి ఈ ప్రపంచమందు అనేక మతములు అభివృద్ధి గాంచినవి. భిన్నత్వమును ఆశించి, ఏకత్వమును విస్మరించి మానవత్వమును కోల్పోతూ వస్తున్నారు, ఈ కాలమందు. మానవజీవితమునందు ఏకత్వమైన దివ్యత్వమును గుర్తించుకోటం అత్యవసరము.

## మన blood, food, head అంతా తల్లితండ్రుల గిఫ్టే!

క్రీ.పూర్వము 350 సం॥ము యూదు దేశములో యూదులు జీవించేవారు. అయితే ఈ యూదులందే ముస్లిముమతము, క్రిష్టియన్‌మతము ప్రారంభమైంది. ఈ యూదుదేశమునందు పుట్టినవారికే యూదు అని పేరు. ఇస్లామునకు, క్రైస్తవులకు

sri sathyasai vachanamrutam

పుట్టినిల్లు, ఈ యూదు దేశము. ఈ దేశమునందు హిబ్రూభాష ప్రాముఖ్యమైనది. ఈ హిబ్రూభాష సంస్కృతమునకు యించుమించు సమీపముగా ఉండేది. ఈ భాషలో అనేక మానవ ఆదర్శములు బోధింపబడినవి. ఆనాటి ప్రజలు ఆస్తికహృదయులై పవిత్రభావముతో దైవత్వమును విస్మరించక తమ జీవితమును దైవము సన్నిధికి పంపే మార్గములో ప్రయాణము సల్పుతూవచ్చారు. వారికి మరొక దైవములేదు. ఆలు, వెల్, సెజ్ అనే రూపాలను నిర్మించుకొని వీరే దైవముగా పూజిస్తూ వచ్చారు. ఈ విధముగా వారు దేవతలను తామే కల్పించుకొని ఆ దేవతలపైన నిశ్చలమైన మనస్సుతో తమ జీవితమును ఆనందముగా గడుపుతూ వచ్చారు. ఆ మతములో పురుషస్వరూపుడైన, అన్ని మతములకు శ్రేష్ఠుడైన ఇబ్రహిమ్ అని ఉండేవాడు. అతని సంతతివాడే యూసుఫ్. ఆనాటి యూసుఫ్ పేరే ఈనాడు జోసెఫ్ అని మారిపోయింది. వీరు కేవలము కఱ్ఱపని చేసే వృత్తిచేత తమ జీవితము గడుపుతూ వచ్చేవారు. అదే గ్రామమునందు మరియా అనే ఒక కన్య ఉండేది. ఆ మరియాయే నేడు మేరీ అని. యోసెఫ్‌కు జోసెఫ్, మరియాకు మేరీ అని పేర్లు మారుతూవచ్చాయి. ఈ యిరువురు భగవంతునిపై పరిపూర్ణ విశ్వాసము కలిగినవారు. వారియొక్క కులగురువు అయిన ఇబ్రహిం తత్వమును కొంత విచారణ చేస్తే దైవము ఈ సృష్టిని ఏవిధంగా చేశాడు అని విచారణ సల్పుతూ వచ్చాడు. క్రీస్తుమతము రెండువేల సంవత్సరముల క్రితము పుట్టినది కాదు, దానికి పూర్వమే 350 సం॥లో క్రీస్తు మతము పుట్టినది. భగవంతునియొక్క తత్త్వమును అతి సులభంగా ప్రబోధించింది. భగవంతుడు 6 దినములలో సృష్టినంతా ఏర్పరిచాడని వారి విశ్వాసము. మొదటి దినము ప్రకాశమును సృష్టించాడు. రెండవదినము గాలి, మేఘములను సృష్టించాడు. మూడవదినము సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములను సృష్టించాడు. నాల్గవదినము భూమిని, సముద్రమును సృష్టించాడు. ఐదవదినము చేపలను, పక్షులను సృష్టించాడు. ఆరవదినము మృగములను, మనుష్యులను సృష్టించాడు. యివియే సృష్టియందున్న ప్రధాన జీవరాసులు. ఆ తరువాత సబత్ అనే పదముతో భగవంతుడు విశ్రాంతి తీసుకుంటూవచ్చాడు. దానిని sunday అని చెబుతూ వచ్చారు. ఆ sunday భగవంతుని ప్రార్థించే సుదినమని చెబుతూ వచ్చాడు. కనుక, క్రైస్తవులందరు sunday చర్చికి వెళ్లి భగవంతుని ప్రార్థించటం జరుగుతూ వచ్చింది.

sri satyasai vachanamrutam

క్రమక్రమేణా భగవత్సంకల్పముచేతను, దివ్యమైన శక్తిచేత జోసెఫ్, మరియాలు యిరువురికి ఒక కుమారుడు కలిగాడు. అతని పేరే 'ఏసు'. 'ఏసు' అనే పదమునకు అర్థము ఏమిటి? ఏ-ఒకటి, సు-అనగా పవిత్రము. పవిత్రము ఒక్కటే, ఈ జగత్తునందు. అతను ఒక్కడే దైవమని యూదులు విశ్వసిస్తూ వచ్చారు. క్రమక్రమేణా ఏసుయొక్క ప్రభావము దినదినమునకు పెరగటంచేత అనేకమందికి అనేక అపోహలు ప్రారంభమైనాయి. చిన్నవయస్సునందే తండ్రి మరణించటంచేత తల్లికి సహాయము చేయాలని ప్రబోధలు సల్పుతూవచ్చాడు. ఆ సేవలు మనకు చాలా ఆదర్శవంతమైనవి. ఎందునిమిత్తమై? మనయొక్క blood, food, head అంతా తల్లితండ్రుల గిఫ్టే. కనుక, మొట్టమొదట తల్లితండ్రులకు కృతజ్ఞత చూపాలి. ఆనాటి యువకులకు యీ విధమైన సుబోధలు సల్పుతూ వచ్చాడు, జీసస్. లేత వయస్సునందే అనగా 11 సం॥లో జెరుసలెంలో చేరాడు. అప్పుడు తల్లి చాలా కంగారు పడిపోయింది. ఆ కాలంలో ఆ మందిరములో అనేక హింసలు జరుగుతూ వచ్చాయి. 'ఈ హింసలు నివారణ గావించి, దైవము సర్వభూతములందు ఉంటున్నాడు' అనే సత్యమును నిరూపించే నిమిత్తమై హింసలను మానిపిస్తూ వచ్చాడు. 'ఓ ప్రజలారా! మీరు ఇతరులకు ఉపకారము చేయటానికి వీలుకాకపోతే ఊరికే కూర్చోండి. అంతేకానీ అపకారము మాత్రము చేయకూడదు. Help ever, hurt never' అని బోధించాడు. ఇది అన్ని మతములందు ఉన్న బోధయే! సర్వమతములయొక్క సారమే! ఇటువంటి ప్రబోధలను ప్రజలకు చేస్తూ వచ్చాడు, ఏసు. తదుపరి రోగులకు స్వస్థత చేకూరుస్తూ వచ్చాడు. అన్నపానాదులు లేక బాధపడేవారికి ఏదో ఒక విధమైన ఆహారమునందిస్తూ వచ్చాడు.

**ప్రతి మానవుడు భగవంతుని మెసెంజరే!**

ఈ విధమైన సేవలు చేస్తూ తాను దైవముయొక్క దూత (Messenger of GOD) అని చెబుతూ వచ్చాడు. క్రమక్రమేణా తాను son of GOD గా పరిచయం చేసుకున్నాడు. ఈ ప్రకటన తండ్రి ఒకడున్నాడు అనే సత్యాన్ని నిరూపిస్తూ వచ్చింది. ఏసు కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతూ వచ్చాయి. ఇదే సమయమునందు క్రైస్తవమతంలో రెండు తెగలు ఏర్పడినాయి. కేథలిక్కులు మరియు ప్రొటెస్టెంట్లు అని ఉండేవారు. కేథలిక్కుల అభిప్రాయములకు

srisathyasaivachanamrutam

భిన్నంగా ఉండే మరొక తెగ తయారైపోయింది. వారినే ప్రొటెస్టంట్సు అన్నారు. అనగా ఎదుర్కొనేవారని అర్థము. క్రమక్రమేణా ఈ భేదములు, ద్వేషములు దినదినాభివృద్ధి పొందుతూ వచ్చాయి. దానివల్ల ఏసుకుకూడా చాలా ప్రమాదములు సంభవించాయి. జెరూసెలంలోనున్న యూదులు యితను దైవమందిరములో ప్రవేశించుటకు ఏమాత్రము అంగీకరించలేదు. మతకలహములు, కల్లోలములు దినదినాభివృద్ధిపొందుతూ వచ్చాయి. దీనిలో కొన్ని ఇతర దేశముల ప్రమేయంకూడా చేరిపోతూ వచ్చింది. యూదులలో తెగలు ఏర్పడి జీసస్‌ను అనేక విధములుగా హింసించుటకు పూనుకున్నారు. మతములు (అభిప్రాయములు) అధికమయ్యే కొలది మతులుకూడా అధికమవుతూ వచ్చాయి. ఎవరి మతమునందు వారికి మతాభిమానమువలన మానవులలో రాక్షసత్వము ప్రారంభమైంది. నిజానికి మతాభిమానమునకు మూలకారణము, అహంకారముతోకూడిన ఒక విధమైన దురభిమానమే! దీనిని పురస్కరించుకొని జీసస్ చేసిన ప్రకటనలు సత్యమా, కాదా అని తర్జనభర్జనలు చేస్తూ వచ్చారు. జీసస్ మొట్టమొదట చెప్పాడు, 'నేను భగవంతుని దూతను, మెసెంజరును'. అంతేకాదు, 'నేను మాత్రమే కాకుండా అందరూ భగవంతుని దూతలే', అన్నాడు. నిజానికి ప్రతి మానవుడు భగవంతుని మెసెంజరే! కానీ, ఆ సత్యమును విస్మరించి మానవుడు తానే ఒక యజమానిగా భావించి అహంకరిస్తాడు. అందువలన, మెసెంజరు అర్థము విరుద్ధముగా మారిపోయింది. అయినప్పటికి జీసస్ ఇవేమీ పట్టించుకోకుండా తన బోధలు గావించుకుంటూపోయాడు. మొదట Iam the messenger of GOD అన్నాడు. తదుపరి I am son of GOD అని చెప్పాడు. తండ్రికి, కుమారునికి సన్నిహిత సంబంధబాంధవ్యమున్నట్లుగా నిరూపించాడు. మరొక పర్యాయము సాధన సల్పుతూ సల్పుతూ I and my father are one అని ప్రకటించాడు. తదుపరి వచ్చినదే holy ghost అన్న సిద్ధాంతము. ఇవి అన్ని మతములందున్న సిద్ధాంతములే! హిందువులయందుకూడా మొదట ద్వైతము, తదుపరి విశిష్టాద్వైతము, చివరకు అద్వైతము మూడు సిద్ధాంతములు బయలుదేరాయి. పర్షియన్‌లలో I am in the light. The light is in me. I am the light. అని మూడు భావములున్నాయి. జీసస్ సర్వమతముల సమన్వయమును ప్రబోధిస్తూ సర్వమానవుల ఏకత్వమును అభివృద్ధిపరచే నిమిత్తమై చివరకు తన దేహమునే అర్పించాడు.

srisathyasaivachanamrutam

ఇలాంటి విశాల తత్త్వమును అర్థము చేసుకొనలేక 'వీరు క్రిష్టియన్సు, వీరు ముస్లిములు, వీరు హిందువులు, వీరు పర్షియన్సు' అని భేదభావములకు అవకాశమునందించి కట్టకడపటికి మానవత్వమునే నిర్మూలం చేసుకొంటున్నారు.

**మహనీయుల జన్మదినోత్సవములు జరుపుకోవటం గొప్పకాదు, వారి బోధలను ఆచరణలో పెట్టడానికి కంకణము కట్టుకోవాలి**

ఈనాటి మానవుడు మహనీయుల జన్మదినోత్సవము మాత్రమే జరుపుకుంటున్నాడుగానీ మహనీయుల ఆదేశములను ఆచరణలో పెట్టటంలేదు. మహనీయుల జన్మదినోత్సవములు జరుపుకోటం గొప్ప తనముకాదు. వారి ఆశయములను, వారి ఆదేశాలను మనము ఆచరణలో పెట్టటానికి కంకణము కట్టుకోవాలి. జీసస్ బోధలు సరైనవా కావా అని అనేకమంది పండితులు పరిశోధనలు సలుపుతూ వచ్చారు. అయితే 1530 AD క్రిందనుండి matter నంతా పోగుచేసుకుంటూ వచ్చారు. యింగ్లాండులో ప్రత్యేకంగా ఒక book గా వ్రాసారు. అది పెద్దదిగా ఉంటే అందరు చూడరని చిన్న బుక్‌గా చేసి రష్యన్సు black sea దగ్గర ఒక building కట్టి దానిలో పెట్టారు. ఆ చిన్న పుస్తకములోనే జీసస్ బోధలు సమస్తము యిమిడి ఉంటున్నాయి. యిదే ఆ book. This is the book (స్వామి సృష్టించారు). దీనిపై క్రైస్తవమత ప్రధాన చిహ్నం cross ఉంటున్నాది. ఇదే సర్వమతముల సమన్వయము బోధించే పద్ధతి అని వారు నిరూపించారు. ఈ గ్రంథములో నుండిన విషయాలు ఏ బైబిల్‌లోను లేవు. భగవంతుని తత్త్వము తెలుసుకోటం అందరికి సాధ్యముకాదు. అయితే భగవంతుని తత్త్వం తెలుసుకోవాలంటే భగవద్భావములే మనలో ఆవిర్భవించాలి. యిందులో ప్రతి మతమునకు అన్వయించే ఒక శ్లోకము ఉంటున్నది.

**సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ**
**అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః**

అనే భగవద్గీత శ్లోకాన్ని ఈ బుక్కులో పొందుపరచారు.

sri sathyasai vachanamrutam

## అన్ని ధర్మముల సారము ఒక్కటే!

అన్ని ధర్మముల సారము ఒక్కటే! భగవంతునికి అర్పితము కావడమే మానవునియొక్క ప్రధాన కర్తవ్యము. తాను, భగవంతుడు ఒక్కడే అనే ఏకత్వమునకు రావాలి. కారణం ఏమిటి? నీయందున్నదే నాయందు, నాయందున్నదే నీయందు ఉన్నది. దేహములు భిన్నమైనవి. కేవలము నీటి బుడగల వంటివి. ఇవి కేవలము బల్బులవంటివి. బల్బులలో ఉన్న కరెంటు అంతా ఒక్కటే! రంగులు వేరు, వోల్టేజి వేరు. కానీ, కరెంటు అంతా ఒక్కటే! అదే విధముగా సర్వులయందున్న దివ్యత్వము ఒక్కటే! 'ఏకోహం బహుస్యాం'. ఒక్క దైవమే సర్వులయందు ఉంటున్నాడు. ఉపాధిభేదాలు పురస్కరించుకొని కలహమునకు ముందంజ వేయకూడదు. కలహములకు అవకాశమే లేదు. నిజానికి దేహాభిమానమే కలహములకు మూలకారణము. దేహమును మనం శాశ్వతమని నమ్మకూడదు. The body is like a water bubble, mind is like a mad monkey. Don't follow the mind, don't follow the body, follow the conscious. అదే ఈ గ్రంథముయొక్క ప్రధాన బోధ. మన conscious ను మనం follow చేస్తూరావాలి. దీనినే భారతీయసంస్కృతియందు 'చిత్' అన్నారు. సత్ చిత్ ఆనందము అనే మూడు తత్వములు మనయందే ఉంటున్నవి. అలాంటి తత్త్వమును మనం ఈనాడు గుర్తించాలి. మనము గ్రంథాలు చదువుతున్నాము. పెద్దలదగ్గరకు పరుగెత్తిపోతున్నాము. కానీ వారు నిజంగా గ్రేటా కాదా అని విచారణ చేయటంలేదు. నీ కంటె గ్రేట్ యింకొకరు లేరు. కానీ, నీ సత్యము నీవు తెలుసుకోలేకపోతున్నావు. ఏనుగు తన బలము తాను గుర్తించుకోలేదు. కనుకనే అంకుశము చూపించిన మావుటకు లొంగిపోతున్నాది. యావత్ప్రపంచమంతా మనయందే ఉంటున్నాది. అంతా నీయందే యిమిడి ఉంటున్నది. అదే free will. Free will అనేది ప్రత్యేకంగా లేదు. అది ఆత్మతత్త్వమునకు సంబంధించినది. అట్టి దివ్యత్వమునకే free will అన్నారు. కానీ యిట్టి సత్యమును విస్మరించి కేవలం ధనబలము, భుజబలము, బుద్ధిబలమే ప్రధానమని విశ్వసించి భౌతికబలములపై ఆధారపడి ఉంటున్నారు, మానవులు.

## భగవంతుని పొందాలంటే నిర్మలమైన ప్రేమను పెంచుకోవాలి

sri sathyasai vachanamrutam

ప్రేమస్వరూపులారా! భగవంతుని పొందాలంటే, మనలోనున్న దివ్యత్వము మనం దర్శించాలంటే, నిర్మలమైన ప్రేమను పెంచుకోవాలి. ఈ ప్రేమయే అందరిని కట్టివేసే పాశము. దీనినే 'ప్రేమపాశము' అన్నారు. అయితే క్రిష్టియన్‌మతములో 250 భిన్న భిన్న తెగలుండినా జీసస్ తత్త్వాన్ని యావత్ప్రపంచమునకు చాటే నిమిత్తమై అందరూ కంకణం కడుతూ వచ్చారు. ఇప్పటికీ పురుషులు, స్త్రీలు ఎక్కడ చూచినా ప్రచారములోనే ఉంటున్నారు. అయితే ప్రచారము జోరుగా జరుగుతున్నదిగానీ, ఆచారములేదు. ఆచారము చాలా ముఖ్యము. ప్రచారము చేయవచ్చును. ప్రచారము చేసినంతమాత్రమున అది శాశ్వతముకాదు, నీ ఆచరణ పూర్వక ప్రచారమే అత్యవసరమైనది. అదే ప్రధానమైనది. నీవు చేసి అనుభవిస్తుంటే అందరు నిన్ను అనుసరిస్తూవస్తారు. నీవు చెప్పటం ఒకటి, చేయటం మరొకటి. కనుకనే ఎవరూ దానిని విశ్వసించలేక పోతున్నారు. కనుక, మొట్టమొదట ఆచరిస్తూ పో! నీ ఆచరణను అందరూ అనుసరిస్తారు. ఈనాడు ఆచరణ చాలా అవసరమైనది. అనేక పర్యాయములు నేను పిల్లలకు చెబుతుంటాను. ఐదు రకములైన knowledge లుంటున్నాయి. యీనాటి యుగప్రభావముచేత bookish knowledge పెరిగిపోతున్నాది. ఈ bookish knowledge, superficial knowledge గా వస్తున్నాది. కానీ, general knowledge zero, common sense zero. Discrimination knowledge ఉంటున్నాది; కాని, అది fundamental discrimination కాదు. నీవు fundamental discrimination చేస్తే practical knowledge నీలో వస్తుంది. Fundamental నాయందు, వీనియందు, అందరియందున్నది ఒకటే! ఈ తత్త్వమును నీవు అభివృద్ధి పరచుకోవాలి.

**మానవత్వమును అభివృద్ధిపరచాలంటే ఏకాత్మభావమును అభివృద్ధి పరచుకోవాలి**

'మమాత్మా సర్వ భూతాంతరాత్మ' ఈ ఆత్మ సర్వులందు ఉంటున్నాది. కానీ యీనాటి మానవుడు తుచ్ఛమైన నీటిబుడగవంటి దేహాభిమానముచేత దేవునితో బాంధవ్యమును విస్మరించి స్వార్థ, స్వప్రయోజనములకొరకు పాటు పడుతున్నాడు. స్వార్థము మానవత్వమును నిర్మూలము గావిస్తున్నాది. కనుక, మానవత్వమును అభివృద్ధిపరచాలంటే ఏకాత్మభావమును అభివృద్ధి పరచుకోవాలి. మానవాభ్యుదయమునకు మార్గదర్శకమైనది

sri sathyasai vahamrutam

మతమని మనము విశ్వసించాలి. అదే religion. To realise is religion. ఏమిటి realise చేయాలి? Who am I? నేనెవరు? నేను దేహమా? కాదు. నేను మనసా? కాదు, నేను బుద్ధా? కాదు. ఇవేవీ కాదు. నాది యీ దేహము. This is my body. Who is this 'My'? This is my kerchief, అన్నప్పుడు kercheif is seperate from me. My body means body is seperate from me. అప్పుడు who are you? అనే ప్రశ్న వస్తుంది. యీ విధముగా realise చేస్తూ పోతే యీ దేహములన్నీ కేవలం instruments. బంధువులు మిత్రులు, భార్య అందరు మధ్యలో వచ్చే passing clouds. Before marriage, who is wife, who is husband? Before birth, who is son, who is mother? మధ్యలో వచ్చిన attachments యివన్నీ! Not love, only attachment. Love relates to the bond between you and divinity. అదే real love. Before your birth, there is love, after your death also there is love. During life time, there is love. Hence love is omnipresent. త్రికాలాభాద్యం. అలాంటి ప్రేమను మనం అభివృద్ధి చేసుకోవాలి. మధ్యలో కదలిపోయే మేఘములవంటి ప్రేమలు పెంచుకొని తన దివ్యత్వమును తాను మరచి పోతున్నాడు మానవుడు. అదే పెద్ద వెఱ్ఱితనము. ఈ తెలివితక్కువ పనిచే మానవుడు తన తత్వాన్ని తాను గుర్తించలేకపోతున్నాడు.

**కర్మ నిమిత్తమై కాయము వచ్చింది**

ప్రాపంచిక సంబంధమైన కర్మలు నీవు చేయి, తప్పులేదు. Duty is GOD, work is Worship. ఈ భావముతో కర్మలు చేయి, అంతేగాని ఒక attachment తో చేయకూడదు. 'కర్మణ్యేవ అధికారస్య మాఫలేషు కదాచన'. ఫలితమునందు నీకు అధికారము లేదు. కర్మనిమిత్తమై ఈ కాయము వచ్చింది. ఈ కర్మ, కాయము నిమిత్తము కాలము వచ్చింది. కాలకర్మకారణములను మన కర్తవ్యములుగా విశ్వసించి పనిలో ప్రవేశించాలి. ఈ సత్యమును గుర్తించినవాడే ఏసు. ఇతని తల్లి, చాలా గొప్ప భక్తురాలు. ఆమె నిరంతరము దైవచింతనే నేర్పించేది, ఈ బిడ్డకు. ఒకనాడు ఒక పర్వతముపై కూర్చొని అలోచిస్తున్నాడు. తండ్రి మరణించిన తరువాత, తల్లి చాలా బాధపడుతున్నాది. కూర్చున్నాడు 12 దినములు. 'ఏమిటి ఈ attachment, ఈ attachment ఎక్కడనుండి వచ్చింది', అని యోచన చేశాడు. మనము పెంచుకున్నదే! యిది భగవంతుని ప్రసాదము కాదు. దైవముయొక్క ప్రసాదము,



sri sathyasai vachanamrutam

ఆనందము. దైవముయొక్క ప్రసాదము, శాంతి. దైవముయొక్క ప్రసాదము, సత్యము. ఇవి అన్నీ భగవంతునియొక్క ప్రసాదములు. మిగిలినవి మధ్యలో కదలిపోయే మేఘములే!

**మాతా నాస్తి, పితా నాస్తి, నాస్తి బంధు సహోదరః**
**అర్థం నాస్తి, గృహం నాస్తి, తస్మాత్ జాగ్రత జాగ్రత.**

ఎవరు తల్లి, ఎవరు బిడ్డ, ఎవరు తండ్రి? వీరందరూ దేహానికి సంబంధమే! తాము తల్లినుంచి వచ్చామని భావిస్తున్నారు, చాలా మంది మూర్ఖులు. Not from mother, through mother. అందరు through mother నుంచి వస్తున్నారు గానీ నిజానికి from GOD. ఈ సత్యమును మనం చక్కగా గుర్తించుకోవాలి. అందరు భగవంతుని బిడ్డలే! Brotherhood of man and fatherhood of God. క్రమక్రమేణా రెండూ ఏకమైపోతాయి. Father property లో son కి right వస్తుంది. ఆ right కి మనం fight చేస్తూ రావాలి. అదే మానవుని ప్రధానమైన సాధన. దైవము సమీపానికి పోవటానికి పూనుకోవాలి. అదియే సాధన.

**భగవంతుడే నిజమైన మిత్రుడు**

సాధన అంటే ఊరకే జపము చేసుకోటం కాదు, ధ్యానములో కూర్చోటం కాదు. ధ్యానం చేస్తున్నామనుకుంటారు. ఎవరు చేస్తున్నారు ధ్యానం? నీవు వేరు దైవము వేరుగా ఉన్నారు. నీవ దైవముయొక్క నామాన్ని స్మరిస్తున్నావంటే నీవు వేరు, దైవము వేరుగా భావిస్తున్నావన్న మాట! యిది భిన్నత్వమును అభివృద్ధి చేస్తున్నాది. ఈ భిన్నత్వము ఉండకూడదు మనకు. Attachment కూడా ఉండకూడదు. 'దైవము నా హృదయవాసి' అనుకోవాలి. ఎక్కడున్నాడు దైవము? దైవభావము నీ హృదయములో లేకపోతే అది హృదయము కాదు, రాయి. హృత్ దయ; దయ గలిగినదే హృదయము. దయ లేకపోతే రాయి. మనము ఈనాడు compassion develop చేసుకోవాలి. అదే జీసస్ ప్రేమతత్వము. ప్రేమ. Love is GOD, Live in LOVE. కనుక

**Start the day with love,**
**Fill the day with love,**
**Spend the day with love,**

sri sathyasai vachanamrutam

**End the day with love,**
**This is the way to GOD.**

కనుక మనము ప్రేమతోనే ఉండాలి. 'అటువంటివాడే దైవమునకు పరమ ప్రీతిపాత్రుడు. అతడే నా భక్తుడని' గీతలో ఉంటున్నాది. ఎవడు ప్రేమతో ఉంటున్నాడో అతడే భగవంతునికి మిత్రుడు. కానీ, యీనాటి మిత్రులు చాలా విరుద్ధమైన మిత్రులు. జేబులో డబ్బుండి, తండ్రి అధికారములో ఉంటే 'హలో' అని చాలమంది మిత్రులు వస్తారు. జేబులో డబ్బులేదు, తండ్రి అధికారము పోయింది. గుడ్‌బైకూడా చెప్పరు. అదా స్నేహము? God is not like that. God is always with you, in you, around you. అలాంటి మిత్రుని మనం సంపాయించుకోవాలి. కనుక real freind is God. అలాంటి శాశ్వతమిత్రుని మనం చేరుకోటానికి ప్రయత్నించాలి.

**భగవంతుని ప్రేమను పొందగలిగితే శాశ్వతంగా భగవంతుని దగ్గరే ఉండిపోవచ్చు**

ఈ ప్రపంచములో భోగములన్నీ కదలిపోయే మేఘములే! ఎంతకాలము ఉంటుంది! కొత్త కొత్త వారు వస్తుంటారు. ఎన్ని మార్పులు జరిగినా మన fundamental దీనిని మార్చుకోకూడదు. పుట్టినప్పుడు బిడ్డ, పది సం॥లకు యువకుడు, 30 సం॥ల తరువాత మధ్యవయస్కుడు, 75 సం॥ల తరువాత వృద్ధుడు. అయితే, వ్యక్తి ఒక్కడే! కాలములో మార్పు ఉంటున్నది. అదే fundamental. ఉన్నవ్యక్తి ఒక్కడే! అతనే బిడ్డ, యువకుడు, మధ్యవయస్కుడు, వృద్ధుడు. అట్లనే ప్రారంభములో భగవంతుని ఆరాధించే భక్తునిగా ఉంటాడు. తదుపరి కొన్ని కష్టములు, బాధలు కల్గినప్పుడు ఆర్తుడుగా ఉంటాడు. మరికొంత కాలము అర్థార్థిగా రూపొందుతాడు. తదుపరి జిజ్ఞాసి. ఆ విధముగా భగవంతునితో సన్నిహిత సంబంధబాంధవ్యము తీసుకోవాలి. ఒక చిన్న కథ. ఒక శ్రీమంతునకు నలుగురు భార్యలున్నారు. పెద్దామె చాలా ఆధ్యాత్మిక చింతన కల్గినది. రెండవ భార్యకు కొంత ఆరోగ్యము సరిలేకుండా ఉండేది. మూడవ భార్య సద్గ్రంథములు చదువుతుండేది. నాల్గవ భార్య modern wife. అంతా fashion చీరలు, నగలు కావాలి ఆమెకు. ఒకప్పుడు ఆ శ్రీమంతుడు పనిపైన అమెరికా వెళ్లాడు. అక్కడకు వెళ్లిన పని పూర్తికాలేదు. తిరుగు ప్రయాణము పొడిగించుకుంటూ వచ్చాడు. అప్పుడు నలుగురు భార్యలకు నాలుగు

sri sathyasai vachanamrutam

ఉత్తరములు వ్రాసాడు. 'నేను వచ్చే వారములో తిరిగి వస్తున్నాను. మీకు ఏమి కావాలో తక్షణమే కబురు పంపించవలసింది', అని. నాల్గవ భార్య సరిక్రొత్త నగలు, చీరలు తీసుకురమ్మంది. మూడవ భార్య అక్కడ మహనీయుల చరిత్రల పుస్తకములు తీసుకురమ్మంది. రెండవ భార్య నా రోగములతో నేను బాధపడలేకపోతున్నాను. నా రోగమునకు సంబంధించిన మందులు తీసుకురమ్మంది. మొదటి భార్య 'నాకు ఏమీ వద్దు, మీరు క్షేమంగా యిక్కడకు వచ్చి చేరండి' అని వ్రాసింది. భర్త వచ్చాడు. నాల్గవ భార్యకు చీరలు, నగలు అందించాడు. మూడవ భార్యకు గ్రంథములు తెచ్చి యిచ్చాడు. రెండవ భార్యకు మందులు యిచ్చాడు. తరువాత, మొదటి భార్య యింటికి వెళ్లి అక్కడే ఉన్నాడు. దాంతో మిగిలిన ముగ్గురి భార్యలకు కోపము వచ్చింది. 'ఎందుకు అక్కడ ఉంటున్నావు, యిక్కడెందుకు రాకూడదు?' అని నిలదీశారు. ఒక్క భార్య ఉంటేనే సంసారము చాలా కష్టము. ఇద్దరుంటే చెప్పనక్కరలేదు. ముగ్గురు ఉంటుంటే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం పోయినట్టుగా ఉంటుంది. ఇక నలుగురు భార్యలుంటే పట్టనక్కరలేదు. ముగ్గురూ అతనిపై జగడము చేస్తూవచ్చారు. అప్పుడాయన చెప్పాడు: 'ఇదుగో! నీవు కోరింది నీకు యిచ్చాను. నీవు కోరింది, నగలు చీరలు. నీవు కోరింది, గ్రంథములు. నీవు కోరింది, మందులు. ఈమె నన్నే కోరింది కాబట్టి నన్ను కోరినామె దగ్గర పోయి ఉన్నాను' అన్నాడు. God is like this. 'ఓ భగవంతుడా! నాకు సిరిసంపదలు యియ్య'మన్న వాడికి సిరిసంపదలు ఇస్తాడు. యింకొకరికి జ్ఞానం యిమ్మంటే వారికి జ్ఞానోపదేశం చేస్తాడు. రోగనివారణ గావించే నిమిత్తము ఔషధములు అందించి Super Speciality Hospital కట్టించి వారికి అందిస్తుంటాడు. ఇక నీవే కావాలన్నవానికి సమీపమైపోతాడు. అదియే ఆర్తి, అర్థార్థి, జిజ్ఞాసి. మనము దేనిని కోరితే అదంతా భగవంతుడిస్తాడు. కానీ, యివన్నీ కాదు మనకు ముఖ్యము. తానే ముఖ్యము. భగవంతుడు మనవాడైతే కావలసినదంతా సంపాయించుకోవచ్చును. Real wealth is God, real health is God. అటువంటి భగవంతుని కోరుటకు మానవుడు తగిన కృషి చేయాలి. ఎందుకోసం? భగవంతునినుంచే వచ్చావు; భగవంతుని దగ్గరకే చేరిపోవాలి. ఇంతమంది ఈ హాలులో చేరారు. ఎక్కడనుండి వచ్చారు? జపాను, ఇటలీ, ఫ్రాన్స్ అన్ని దేశములనుండి వచ్చారు. అయితే ఇక్కడ ఎంత ఆనందముగా

srisathyasaivachanamrutam

ఉండినప్పటికిని వచ్చిన డబ్బు అయిపోయేటప్పటికి తిరిగి వెళ్లిపోతారు. వీసా అయిపోతే వెళ్లిపోవలసి వస్తుంది. ఉండటానికి వీలుకాదు. అదేరీతిగా మనం తాత్కాలికంగా కొంతకాలం ఉండిపోటంకాదు. శాశ్వతంగా వీసా సంపాదించాలి. అదే కటాక్షం. అదే ప్రేమ, ప్రేమ. ఆ ప్రేమను సంపాదించుకొంటే శాశ్వతంగా అయిపోతుంది.

## ప్రేమ ఇచ్చి పుచ్చుకొనేది

ప్రేమస్వరూపులారా! మీ అందరియందు ప్రేమ ఉంటున్నది. ఆ ప్రేమను అభివృద్ధిపరచుకోండి. ఆ ప్రేమను పదిమందికి పంచండి. ఆ ప్రేమను పదిమందితోను అనుభవించండి. ప్రేమ one way traffic కాదు give and take. ఈ విధముగా ఉండినప్పుడు మనము ఏ ఆశ్రమానికి వెళ్లనక్కరలేదు. అనేకమంది బుద్ధి తక్కువవారు ఈ స్వామి ఆ స్వామి అని ఊరికే తిరుగుతూ డబ్బు ఖర్చు పెడుతుంటారు. ఎక్కడికి పోనక్కరలేదు. నీ హృదయములో నీ దైవముంటున్నాడు. ఒక్క నమ్మిన దానినే విశ్వసించండి. దినదినమునకు నీ నమ్మకమును మార్చుకోకూడదు. దినదినమునకు నీ విశ్వాసము మార్చుకోకూడదు. Only one GOD, one path. అదే ప్రేమతత్త్వము.

## అందరూ దైవస్వరూపులే అన్న సత్యాన్ని అందరియందు దృఢపరచాలి

Kingdom of Mother Sai అని అనంతపురం కళాశాల విద్యార్థినులు చాలా ఆనందముతో స్వామి సేవగా భావించి, జనసేవయే జనార్దనసేవ, మానవసేవయే మాధవసేవగా భావించి అనేకవిధములైన సేవలు జరుపుతున్నారు. వివాహములైన తరువాతకూడా, విదేశములు వెళ్లినప్పటికిని ఈ క్రిస్మస్ దినమునాడు వారితోబాటు వారి భర్తలనుకూడా తీసుకొని వస్తున్నారు. ఈ విధముగా తాము మారటమే కాకుండా తాము కట్టుకున్న భర్తలలో మార్పు తెప్పించి ఆధ్యాత్మిక మార్గములో ప్రవేశింపచేస్తున్నారు. ఈనాడు అనేకమంది విద్యార్థులు కేవలము information మాత్రమే తీసుకుంటున్నారు గానీ no transformation. Transformation చాలా అవసరమైనది. దేనివల్ల ఈ transformation మనకి వస్తుంది? Service. The best way to love God is to love all and serve all. వీరు ఈవిధమైన సేవలు చేస్తున్నారు. 15 సం॥లనుండి దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి సంవత్సరము ఈ పాత విద్యార్థినుల సంఖ్య

sri sathyasai vachanamrutam

పెరుగుతూ వస్తున్నాది. ఏ ప్రదేశములోనుండినా ఆ ప్రదేశములో ఈ సాయి సంస్థను అభివృద్ధిపరచి సేవలందు పాల్గొంటున్నారు. ప్రేమకు హద్దేలేదు. ప్రేమకు పుట్టుకలేదు. ప్రేమకు చావులేదు.

**Love is My form, Truth is My breath**
**Bliss is My food**
**My life is My message, Expansion is My life**
**No reason for Love, No season for Love**
**No birth, no death**

Love is my form అని మీకు మీరే అనుకోవాలి. నా form love, truth is my breath, అని మీకు మీరే అనుకోవాలి. అప్పుడు స్వామితత్త్వముతో మీరు ఏకత్వము అనుభవిస్తారు. Love is My form. భగవంతుడు Love అనుకుంటే ప్రయోజనం లేదు. My life is My message, expansion is My life. నా life నా message. నీవు స్వామియొక్క మెసెంజర్ ననుకుంటే నీ life కూడ స్వామి message గా మార్చుకో. No birth, no death for love. ఈవిధంగా స్వామి చెప్పినట్టు తమకు తాము మార్చుకున్నప్పుడే I and you are one అన్న పరిపూర్ణ స్థితికి వస్తుంది. అదియే వేదాంతమందు 'తత్త్వమసి', 'అహం బ్రహ్మాస్మి'. ఈ సత్యాన్నే అనేక విధములుగా బైబిలు, ఖురాన్ మొదలగు గ్రంథములు అన్ని మతములందు బోధించాయి. ఏ మతమునూ మీరు ద్వేషించకూడదు. ఏ మతాన్నీ హాస్యాస్పదముగా చూడకూడదు. నా మతము గొప్పది, ఆ మతము చిన్నది అనే తారతమ్యము మీరు భావించరాదు. All are one, be alike to everyone. ఆ సత్యమును మీరు ప్రపంచమంతా చాటాలి. అందరియందు దైవమున్నాడు. దైవము ఉండటమే కాదు, మీరుకూడా దైవస్వరూపులే అనే సత్యాన్ని వారికి దృఢపర్చాలి. ఈ సత్యాన్ని మీరు చాటినప్పుడు యిదే నిజమైన సేవ. ఈ సేవయే సన్నిధికి కొనిపోయే నావ. సంసారసాగరములో ఈ నావను ఆధారము చేసుకొని మనము సన్నిధి అనే పెన్నిధిని చేరుకోవాలి.

**(తేదీ 25-12-1996న కుల్వంత్ హాలులో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasaivachanamrutam